M. Reg. No. 3152.

28-7-50 శుక్రవారము

ESTD 1930

# జమీన్ రైతు

2 అణాలు

'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

సంపుటి 22 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు | నం|| 3[illegible]

## విమర్శలు - విశేషాలు

నెహ్రూ శాంతిసూచనలు అమెరికాతో పాటు, బ్రిటన్ కూడా త్రోసిపుచ్చినట్లే. ఏవి తర్వాత నెహ్రూ అనుసరించదగు మార్గమేమిటో తెలియటంలేదు. అమెరికా పసుపుతీయటకు, రష్యాయేమయిందు యీశాంతిసూచనలకు పూనుకొన్నారని యింతలో ఒకవార్త పాక్కింది. ఈసూచనవల్ల వాస్తవంలో ఏమి తెగిందిలేదుగాని, అమెరికాకు యిండియాపై కొంతకోపం కల్గివుండవచ్చు. కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి, అమెరికాకు వ్యతిరేకమైన యీ శాంతి ప్రయత్నం పెద్ద దెబ్బగా పరిణమించవచ్చునన్న భయం అందరిలో వుంది.

☘ ☘ ☘

కొరియాయుద్ధం తీవ్రంగా నేవున్నది. వుత్తర కొరియన్ల ధాటికి అమెరికన్ సైన్యాలు ఆగడంలేదు. ఇప్పటికే దక్షిణ కొరియాలో సగభాగం వుత్తర కొరియన్ల స్వాధీనమైంది. బ్రిటిష్ విమానాలు, అమెరికన్ చతురంగబలాలు వుత్తర కొరియన్లను వెనకకు నెట్టలేకున్నవి. ఉత్తర కొరియన్లు కొరియాలో మూడువైపులనుండి ముట్టడి జరుపుతున్నారు. అమెరికన్ సైనిక కేంద్రమైన ఫూసాన్‌కు 75 మైళ్ల దూరంలో పశ్చిమంగావున్న అండాంగ్ వుత్తరకొరియన్ల వశమైంది. అంగ్‌డాంగ్‌కు సమీపంలోవున్న రేవుపట్టణం పోహాంగ్‌వైపుకు వుత్తర కొరియన్ సైన్యాలు పురోగమిస్తున్నవి. పోహాంగుకూడా పడిపోతే, దానితర్వాత వుత్తర కొరియన్ల దృష్టిచేసుగా, ఫూసాన్‌పైవుంటుంది. ప్రస్తుతం వుత్తర కొరియా యుద్ధరంగంలో విమానాలను ప్రవేశపెట్టింది. ఆస్ట్రేలియా, న్యూజిలాండు, టర్కీలు దక్షిణ కొరియాకు సైన్యాలను పంపుతున్నవి. కొరియాయుద్ధం యీ విధంగావుంటే, ఫార్మోజాలో పోగరాజుకుంటున్నది. ఫార్మోజా యుద్ధానికి నాందిగా చంగ్‌కైషేక్ భాగానికి చెందిన కిన్‌మెన్ దీవులలో ఎర్రచైనా, జాతీయ చైనాలమధ్య కాల్పులు జరిగినవి. దీనిపై అమెరికా ఏమిచేయనున్నదో యింకా తెలియదు.

☘ ☘ ☘

లియోపోల్డు రాజు పునరాగమనానికి నిరసనగా బెల్జియంలో దేశవ్యాపితంగా అరాచకచర్యలు జరుగుచున్నవి. లియోపోల్డు తిరుగాసింహాసనమధిష్ఠించుటను వ్యతిరేకిస్తూ తొమ్మిది మంది సోషలిస్టు మంత్రులు రాజీనామా యిచ్చారు. దేశంలోని యీ వ్యతిరేకోద్యమం కూడా వీరి అధ్వర్యాననే జరుగుచున్నది. లియోపోల్డు ఆరు సంవత్సరాల క్రితం పదచ్యుతుడై, పర దేశాలలో కాలం గడుపుతుండినాడు. ఈయన రాజ్యాభిషిక్తుడగుటకుమాత్రమే ప్రజలు వ్యతిరేకులుగాని, ఆతని కుమారుడు పట్టాభిషిక్తుడగుట వారికి సమ్మతమే. లియోపాల్డ్ కు దీనికి సమ్మతించడం దప్ప మరొక దారిలేదు.

☘ ☘ ☘

అయిదురోజులపాటుజరిగిన నెహ్రూ-లియాకత్ సమావేశం ఎలాటి నిర్ణయానికిరాకుండా వాయిదాపడింది. తిరుగా ఆగష్టులో కరాచీలో మరొకసారి ముద్దరు సమావేశం కాగలరట. ఈ ఢిల్లీ సమావేశంలో ఏమి చర్చించారో ఏమి తెలియదు. వారు చేసిన బహిరంగ ప్రకటనలో మాత్రం "యీ సమస్యా పరిష్కారంలో కొన్ని అదనపు సూచనలు చేయబడినవి. వాటి సాధ్యాసాధ్యాలు ఆయా ప్రభుత్వాలు చర్చింపవలెని

—కొరత 6 పేజీలో



ఇంగ్లండులో హౌస్ ఆఫ్ కామన్సుకు క్రొత్తభవనాలు ఆధునిక పద్ధతులలో నిర్మిస్తున్నారు. అందులో స్పీకర్ స్థానం అమర్చడం యీచిత్రంలో చూడవచ్చును.

## కాలజ్ఞాన తత్వాలు

చింతపండు, మిర్చి, చిల్లర సరకులు
హెచ్చివెలలు పెదలేద్చుచుండ
'కొరివి'యుద్ధమొచ్చి కొంపలుగూల్చెరా
విశ్వదాభిరామ, వినర రామ।

* * *

మధ్యవర్తి నెహ్రూ, మంచిమాటాడితే
అమెరికాకు హితవు అతకదాయె
అన్నికోరికెట్లు చక్కెర హితవౌను?
విశ్వదాభిరామ, వినర రామ।

* * *

పంతులు, బుచ్చి ప్రవేశ కారణమేమి?
రామచంద్రారెడ్డితో రాన్యమేమి?
గోపాలరెడ్డివిగూర్చికాదా మరి।
విశ్వదాభిరామ, వినర రామ।

● రామానాయుడు ●

## మీరు విన్నారా?

ఆంధ్రకాంగ్రెస్ పంచాయితీ ఎన్నికల వివాదాల పరిష్కర్తగా పాటిల్ నియామకంతో, ఆంధ్రకాంగ్రెస్‌లోని ఒకవర్గానికి నడుములు విరిగి, నిస్పృహా, నిరాశ ముప్పిరిగొనగా, మద్రాసుకు విచ్చేసిన శమనాయకుని సమీపించి "యిది ఎక్కడైనావుందా- భట్ రంగామనిషి అని, ఆయనతీర్పులు పాక్షికమని, పలుగురుచేత నాలుగు మాటలు తిన్నా ఆయన తీర్పులకు స్టే యిచ్చి ఆయనచేతనే కొన్ని మార్పించి, యింకనూ అపరిష్కృతంగావున్న కొన్నిజిల్లాలలోనైనా మన మనిషిని వేయించుకొని, మెజారిటీ సంపాదించి, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ గద్దెనెక్కాలని భట్ సమార్పి మరొకరిని వెయ్యమంటే, తిరుగా రంగామనిషి పాటిల్ నువేశాక" అని అతిదీనంగా ప్రశ్నించగా "భయపడకండి, యింతముఖ్య విషయంలో అంత అనాలోచితంగా చేస్తామా? పాటిల్ యితరులలో రంగాకు అభిమాని, యిప్పుడు మనకనుకూలుడు, ఏమిభరవాలేదు", అని ఆ నాయకుడు అభయమిచ్చాడని, ఏమైనా ఆ వర్గానికిమాత్రం పాటిల్ నియామకం 104 డిగ్రీల టెంపరేచర్ వచ్చినట్లు వుందని, కేనికితోడన్నట్టుగా, తాను భట్‌కు బదులురాలేదని, లేపించిన కార్యాన్ని పూర్తిచేయటకుమాత్రం వచ్చానని, పరిష్కర్త పాటిల్ ప్రకటించడం వారి ముమూర్ష భయానికి తోడయిందని రాజకీయజ్ఞులు కొందరు అనుకొంటుండినారట.

❖ ❖ ❖

కేశవరావుదేవుతోపాటు, ఆచార్య రంగాగారుకూడా రాష్ట్రపతి స్థానానికి పోటీచేస్తారని ముందు వార్తలువచ్చినవే, యిప్పుడు దేవు టాండను, కృపాలనిగార్ల నామినేషన్లుపడ్డా, రంగాగారిపేరు ఎక్కడాలేదేమని ఒకరు అడిగితే; అది రంగాగారు ఆశపడి ప్రయత్నించేపనిగాదని, దానికి ఆయనకు సంబంధంలేదని, అది యితరులఅభిమానం, అవసరం, ఆసక్తినిబట్టి ఆధారపడి వుంటుందని, ఏమైనా రైతుకోరిక ఖిలాపి రంగా అధ్యక్షుడుగావడం అగ్రనాయకులలోని ఒకరికి చాల యిష్టంగావున్నదని, అది ఎట్లాగైనా మనకేం యీ దౌర్భాగ్యపుటాంధ్రలో యీనాటికి కాంగ్రెసు జెలిగేట్లు ఎన్నికజరిగే అదృష్టం లేకపోయిందిగదా అని ఢిల్లీ అంతరంగిక రాజకీయాలలో చొరవవున్న ఒకవ్యక్తి విచారంతో జవాబు చెప్పాడట.

❖ ❖ ❖

రంగాగారు అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి పోటీచేయబోతున్నారుగదా, యీదఫా రాష్ట్రకాంగ్రెస్ ఎన్నికలో మంత్రివర్గఅభ్యర్థితో పోటీచేసేదెవరు అనేఅనుమానంతో ఒకరు ప్రశ్నిస్తే ఆ అనుమానానికి అవకాశమేలేదు, తొంద్రై

—కొరత 12 పేజీలో

## మా విజ్ఞప్తి

"జమీన్ రైతు" పత్రికను స్థాపించి యిప్పటికి 21 సంllలు దాటినది. ఇప్పటి వరకు కష్టాలకోర్చి దీక్షతో పత్రిక ఆగకుండా ఎట్లో నిర్వహణ సాగుచున్నది. ఈ పత్రికచందా యెప్పుడూ, అంటే ప్రథమాన్నుండీ చాల స్వల్పమూల్యం ప్రతి సామాన్యునికి అందుబాటులో వుండు వుద్దేశ్యముతో ఆ ప్రకారము నిర్ణయింపబడినది. కాని రాను రాను, ఎన్ని విరాళములు సేకరించినా, ఎంత ప్రకటనవచ్చినా వాటన్నిటినీ, చందాదారులు చెల్లించు మొత్తముతో కలిపి నప్పటికీ నిర్వహణకు అందడములేదు. జీతాలు - కాగితం - సిరా - మిషినరీ, ఒకటేమిటి, పత్రికనిర్వహణకు కావలసిన ప్రతివస్తువు ధర ఒకటికి నాలుగు రెట్లు పెరిగిపోయింది. ఇది అందరకూ తెలిసిన విషయమే—

అందుచేత విధిలేక, యిక చందాలు పెంచక తప్పినదికాదు. ఈ సంవత్సరం ఆగష్టు 1 తేది నుండి జమీన్‌రైతు సంవత్సరచందా రు 6-4-0 ల నుండి రు 10—0—0 లకు పెంచినాము. అందరూకూడ యీ పత్రికయెడల అభిమానముంచి — ఆదరించి నిర్వహణలో సాయపడ వలసినదిగా కోరుచున్నాము—

ఇప్పటికే యీ సంవత్సరానికి చందాలు చెల్లించినవారు కొరతమాపాలకు పెంచిన చందా బాకీని చెల్లింపవలెను.

నెల్లూరు వెంకట్రామానాయుడు,
మేనేజింగుఎడిటరు.

